# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 22 జూలై, 2026 | పేజీలు : 06





## ఆర్‌టిసి బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

2



# సర్‌పై బిఎల్‌ఎలతో సమీక్షా సమావేశం

### ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట పట్టణ కేంద్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎ స్‌ఐ ఆర్)కార్యక్రమంపై బూత్ లెవెల్ ఏజెంట్లతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ సమావేశంలో నకిరేకల్ నియోజకవర్గ ఎస్‌ఐఆర్ కోఆర్డినేటర్ ముప్పా విజయ్ బాబు, ఈఆర్‌ఓ లెవల్ కోఆర్డినేటర్ చామల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఎస్‌ఐఆర్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త ఎంతో కష్టపడి పనిచేశారని అభినందించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రతి ఓటు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. చివరి దశకు చేరుకున్న ఈ ఎస్‌ఐఆర్ ప్రక్రియను అదే నిబద్ధతతో పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బిఎల్‌ఏలు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం డిసిసి అధ్యక్షులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్‌ఐఆర్ కార్యక్రమం అమలులో యాదాద్రి భువనగిరి జిల్లా మొదటి స్థానంలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, నాయకులకు, బిఎల్‌ఏ లకు అభినందనలు తెలిపారు. గత పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రాన్ని భారీగా అప్పుల ఊబిలోకి నెట్టారని తీవ్రంగా విమర్శించారు. ఓట్ల నమోదు మరియు పరిశీలన విషయంలో ప్రజలు,కార్యకర్తలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బిఎల్‌ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ రహదారులపై ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

### స్పెషల్ సిఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, పోలీస్ శాఖ, జాతీయ రహదారి శాఖ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జాతీయ రహదారులపై రోడ్డు భద్రత చర్యలపై స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, పోలీస్ శాఖ, జాతీయ రహదారి శాఖ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత కింద జారీ చేసిన ఆదేశాలను జిల్లాలో పక్కాగా అమలు చేస్తామని తెలిపారు. జాతీయ రహదారుల వెంట పోలీస్, రవాణా శాఖ

తరువాయి 2లో

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుడి బాధ్యత




5

## అప్రమత్తంగా ఉంటూ నిఘా పెంచాలి




ఎస్పి కె. నరసింహ

2

**ప్రజాపక్షం/చింతలపాలెం :** ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు ముఖ్యమైన సరిహద్దు ప్రాంతమైనందున పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నిఘా పెంచాలని జిల్లా ఎస్పి కె.నరసింహ ఆదేశించారు. జిల్లాలోని పోలీస్‌స్టేషన్‌ల వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం చింతలపాలెం పోలీస్ స్టేషన్‌ను ఎస్పి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది నిర్వహించిన కవాతు, వారి యూనిఫాం, పోలీసుల పరికరాలను పరిశీలించి సిబ్బందితో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం స్టేషన్‌లోని వివిధ రకాల రికార్డులను, కేసుల నమోదు, దర్యాప్తు వివరాలను, కేసుల నమోదు, ధర్యాప్తు వివరాలను, పోలీసు సేవలను తనిఖీ చేసి, సిబ్బంది పనితీరును సమీక్షించారు. విధులు నిర్వహణ పోలీసు సేవలు అంశాలపై సిబ్బందికి సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు, కేసుల దర్యాప్తును పెండింగ్ ఉంచకుండా సిబ్బంది తమ సామర్థ్యంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఇక్కడ వివిధ పరిశ్రమలు, మైనింగ్ కార్యకలాపాలు, పులిచింతల ప్రాజెక్ట్, విద్యుత్

తరువాయి 2లో

## అప్రమత్తంగా ఉంటూ నిఘా ఉంచాలి

(మొదటి పేజీ తరువాయి)

తయారీ కేంద్రం ఉన్నందున భౌగోళికంగా ఈ ప్రాంతం చాలా కీలకమైనదన్నారు. సరిహద్దు గుండా గంజాయి రవాణా, అక్రమ కార్యకలాపాలు, అసాంఘీక శక్తుల కదలికలు జరగకుండా నిరంతరం తనిఖీలు చేయాలన్నారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్ల ప్రస్తుత జీవనశైలిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారు మళ్లీ నేరాలకు పాల్పడకుండా, ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి సిఐ రామకృష్ణారెడ్డి, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ మగ్దూమ్ అలీ, ఎస్‌ఐ పరమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎస్‌ఐ రాంబాబు, స్టోర్ ఆర్ఎస్‌ఐ అన్వర్, డిసిఆర్‌బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎస్‌పి సిసి సందీప్, టెక్నికల్ టీమ్ కానిస్టేబుల్ సురేందర్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రవళికకు ఉపాధ్యాయుల ఆర్థికసాయం, సన్మానం

**ప్రజాపక్షం/డిండి :** అండర్ 23 ఏషియన్ అథ్లెటిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన కుమారి ప్రవళికకు మంగళవారం మండల ఉపాధ్యాయులు స్థానిక రెసిడెన్సియల్ పాఠశాలలో ప్రవళికను అభినందించి, శాలువాతో సన్మానించి, వారు ఆర్థిక సాయాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డిండి మండల మాజీ విద్యాధికారి ఇస్లావత్ గోప్యానాయక్, మండల సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటయ్య, నాగేశ్వర్‌రావు, బాలరాజు తదతరులు ఉన్నారు.

## భూ వివాదాలు పరిష్కరించుకోవాలి

**ప్రజాపక్షం/హాలియా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ పునర్ సర్వేలో దీర్ఘకాలికంగా నెలకొని ఉన్న భూ సమస్యలను ఇందులో పరిష్కరించుకోవాలని మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. మండలంలోని పైలట్ గ్రామంగా తీసుకొని భూ పునర్ సర్వే చేస్తున్న వెంకటాద్రిపాలెం గ్రామంలో మంగళవారం వారు పర్యటించి సర్వేని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ పునర్ సర్వేలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు. సర్వే అనంతరం ఇన్నాళ్లుగా పరిష్కారం కాకుండా ఉన్న భూ సమస్యలు ఇందులో పరిష్కరిస్తారని తెలిపారు. రైతులు పూర్తిగా సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వారి వెంట మండల డిప్యూటీ తాసిల్దార్ రఘు, ఆర్ఐ విగ్నేశ్వర్‌రెడ్డి, కోడి రెక్క సంపత్, సర్పంచ్ కుక్కల వెంకటయ్య పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడొద్దు

### పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు, మేధావులు హాజరై విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యకు ప్రాధాన్యం ఇవ్వకుండా ప్రభుత్వం ఇతర అంశాలపై భారీగా నిధులు ఖర్చు చేస్తోందని విమర్శించారు.ఎమ్మెల్సీ కోటిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి లు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదలయ్యే వరకు నల్లగొండ కేంద్రంగా వేలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలోమాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, చెరుకు సుధాకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, బీసీ సంఘం నేతలు, ప్రజా సంఘాలు మిరియాల యాదగిరి, దుందుల లక్ష్మి నారాయణ, జనార్ధన్ గౌడ్, కోడూరి లక్ష్మి నారాయణ, రఫీ, పాలడుగుల నాగార్జున, రాకేష్ రెడ్డి, మారం నాగేందర్, హనుమంతు యాదవ్, మల్లారెడ్డి, రాజేందర్ రెడ్డి, రాపోలు శ్రీజ, నాగార్జున, షోయబ్, రమేష్, వాడపల్లి నవీన్ పాల్గొన్నారు.

## నాడు హరితహారం కోసం నాటారు... నేడు విద్యుత్ తీగల పేరుతో నరుకుతున్నారు

### పచ్చదనాన్ని కాపాడడంలో శాఖల మధ్య సమన్వయం లేక పర్యావరణానికి ముప్పు



**ప్రజాపక్షం/తిప్పర్తి :** ఒకవైపు హరితహారం పేరుతో కోట్లాది మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచుతున్నామని ప్రభుత్వం చెబుతుంటే, మరోవైపు విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయనే కారణంతో ఏళ్ల తరబడి పెరిగిన చెట్లను విద్యుత్ శాఖ నరికివేయడం విమర్శలకు తావిస్తోంది. అసలు సమస్య చెట్లు నరికిన విద్యుత్ అధికారులదా లేక విద్యుత్ లైన్లకు అతి సమీపంలో మొక్కలు నాటించిన అధికారుల ప్రణాళికా లోపమా అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సమయంలో ప్రతి చెట్టు పర్యావరణానికి ఎంతో విలువైనది. అలాంటి సమయంలో చెట్లను పూర్తిగా నరికివేయడం పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిప్పర్తి మండల కేంద్రం నుంచి తిప్పులమ్మగూడెం వెళ్లే మార్గంలో పొలాల గట్లపై ఉన్న చెట్లను గతంలో నరికివేయగా, ప్రస్తుతం తిప్పర్తి నకిరేకల్, సర్వారం, మిర్యాలగూడ రహదారుల వెంట విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయని చెబుతూ చెట్లను అడ్డంగా నరుకుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

విద్యుత్ అధికారులు మాత్రం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు చెట్లను తొలగించాల్సి వస్తోందని పేర్కొంటున్నారు.ఈ అంశంపై అటవీ శాఖ, విద్యుత్ శాఖ,స్థానిక సంస్థలు సంయుక్తంగా విచారణ నిర్వహించి,బాధ్యతలను నిర్ధారించి, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## జాతీయ రహదారులపై ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల పెట్రోలింగ్ వాహనాలు ఎప్పుడూ పెట్రోలింగ్ చేసేలా చూడాలని సూచించారు. జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ జాతీయ రహదారుల వెంట గుర్తించిన బ్లాక్ స్పాట్స్ సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన పనులపై ఆరా తీసి భవిష్యత్తు ప్రణాళికలపై దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ ,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ జిల్లా రెవెన్యూ అధికారి దశరథ జిల్లా రవాణా అధికారి. శ్రీవాణి పాల్గొన్నారు.

**ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియలో వేగం పెంచాలి**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) డిజిటలైజేషన్ ప్రక్రియలో వేగం పెంచాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ మీద రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, మంగళవారం సాయంత్రం వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటికే జిల్లాలలో ప్రక్రియను వేగవంతం చేశాం అన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ జె.శ్రీనివాస్ జిల్లా రెవెన్యూ అధికారి దశరథ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎం) :** భారత కమ్యూనిస్టు పార్టీ ఆత్మకూరు మండల కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలోనీ మినీ ఫంక్షన్ హాల్‌లో యాస బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని లో లెవెల్ బ్రిడ్జిలపై హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. గత వర్షాకాలంలో వర్షాల వల్ల జిల్లాలోని చాలా చోట్ల రాకపోకలకు అంతరాయం కలిగిందని అన్నారు. వర్షాకాలంలో జిల్లాలో చాలాచోట్ల బ్రిడ్జిల వద్ద ఎలాంటి అపాయం బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వలన ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు వెంటనే జిల్లాలో హై లెవెల్ బ్రిడ్జిలు ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కుసుమని హరిశ్చంద్ర, మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శి నయీమ్, మండల కార్యవర్గ




సభ్యులు జెల్ది రాములు, సోలిపురం లింగా రెడ్డి, జక్క దయాకర్ రెడ్డి, గుర్రం రాజమణి, బొబ్బల లాల్ రెడ్డి, కసరబోయిన సత్తయ్య, మారుపాక అంజయ్య, గాజుల సిద్ధులు, సిపిఐ సీనియర్ నాయకులు సుల్తాన్ పురుషోత్తం, ఆత్మకూరు పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :**భువనగిరి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో భువనగిరి నుండి వయా నమాత్పల్లి వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గత 25 సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నమాత్పల్లి గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వయంగా ఆర్టీసీ బస్సును నడిపి ప్రారంభోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లంల జంగయ్య యాదవ్, గ్రామ శాఖ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెలపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోత్తంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, చందుపట్ల సింగిల్ విండో చైర్మన్ జీలుగు సతీష్ పవన్, భువనగిరి సింగిల్ విండో చైర్మన్ ఫకీరు కొండల్ రెడ్డి, మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, ఆర్టీసీ డిఎం సురేష్, గ్రామ సర్పంచ్ అతికం అరుణ లక్ష్మి నారాయణ, ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, నరాల వెంకటస్వామి యాదవ్, పాశం శివానంద్, రాంపల్లి కృష్ణ, చుక్క స్వామి, పాలకవర్గం స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతా నియమాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను అలవర్చుకోవాలని సూర్యాపేట పట్టణ సిఐ వెంకటయ్య సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డుభద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు.ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రత పట్ల తల్లిదండ్రులను చైతన్యవంతం చేయాలని అన్నారు. పోలీస్ కళాబృందం వారు పాటలతో రోడ్డు భద్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యాదయ్య, వైస్ ప్రిన్సిపాల్ వాసు, ప్రసాద్, అధ్యాపక బృందం, పోలీస్ కళాబృందం, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వలంటీర్ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సమాజ శ్రేయస్సు కోసం సీనియర్ సిటిజన్ వాలంటీర్ సేవలు అభినందనీయమని పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య అన్నారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీనియర్ సిటిజన్ వాలంటీర్ కమిటి సభ్యులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణ, వృద్ధుల భద్రత, స్థానిక సమస్యలపై కమిటి సభ్యులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతియుత వాతావరణాన్ని పెంపొందించడంలో సీనియర్ సిటిజన్ల అనుభవం, సలహాలు ఎంతో కీలకమన్నారు. పట్టణంలో వృద్ధులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. కాలనీల్లో అపరిచిత వ్యక్తుల కదిలికలపై అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ కమిటి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ సబ్ ఇన్స్పెక్టర్ యుగంధర్ గౌడ్ జన్మదిన సందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సై యుగేంధర్ గౌడ్ జన్మదినం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై యుగేంధర్ గౌడ్‌ను జర్నలిస్టు యూనియన్ సభ్యులు శాలువా కప్పి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, బొడిగె సుదర్శన్ గౌడ్, సంగిశెట్టి విజయ్ కుమార్, రెబ్బ కుమారస్వామి, దేశపాక కృష్ణ స్వామి, మార్క భగవంత, వీసం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి వయోవృద్ధుల సంరక్షణ కమిటీ సమావేశం

**ప్రజాపక్షం/నడిగూడెం:** స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండల స్థాయి వయోవృద్ధుల సంరక్షణ కమిటి సమావేశాన్ని ఎస్ఐ తేజశ్విని అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వయోవృద్ధులు జ్ఞానవృద్ధులని, వారి పట్ల సమాజంలోని పౌరులందరూ ఆదరాభిమానాలు చూపెట్టాలని తెలిపారు. వారి సంరక్షణ కోసం చట్టపరంగా సహాయం అందించడానికి పోలీస్‌శాఖ అన్ని వేళాల సంసిద్ధంగా ఉంటుందని తెలిపారు. వయోవృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. ఈ సమావేశంలో కమిటి సభ్యులు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగుల సంఘ, మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, దున్న అంజయ్య, తూము వెంటేశ్వరరావు, దున్న వెంకటేశ్వర్లు, షేక్ హబీబుద్దీన్, అంగన్‌వాడీ టీచర్ నాగారపు శకుంతల, పోలీస్ పాల్గొన్నారు.

## గీత కార్మికుల బస్సు యాత్రను జయప్రదం చేయండి- చౌగాని సీతారాములు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2 నుండి 18 వరకు కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు తెలిపారు. మిర్యాలగూడ వృత్తిదారుల కార్యాలయంలో బోడా వెంకన్న అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గీత కార్మికులకు పెన్షన్ రూ.4వేలకు, ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంచుతామన్న హామీని ప్రభుత్వం అమలు చేయాలని, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పి గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచాలు అందించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 2న మహబూబాబాద్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర 6వ తేదీన నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడకు చేరుకుంటుందని, స్థానిక రాజీవ్‌చౌక్‌లో రోడ్ షో నిర్వహిస్తామని తెలిపారు. ఈ యాత్రను గీత కార్మికులు, గౌడ సంఘాల నాయకులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి చెనగాని లక్ష్మయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మగ్తాల లింగస్వామి, ఉపాధ్యక్షులు కర్నాటి లక్ష్మయ్య, జాజుల అంజయ్య, మారగాని లింగయ్య, అయితేగాని పాపయ్య, నరహరి పురుషోత్తం, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్‌స్టేషన్ భవనాన్ని పరిశీలించిన సిఐ

**ప్రజాపక్షం/పాలకవీడు:** నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అదేశాల మేరకు మంగళవారం హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు స్థానిక ఎస్ఐతో కలిసి భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు ఎకరాల విస్తీర్ణంలో రెండుకోట్ల 30 లక్షల రూపాయల నిధులతో ఈ నూతన పోలీస్‌స్టేషన్ భవనంతో పాలకవీడు మండల ప్రజల సుదీర్ఘకాల నిరీక్షణ ఫలించబోతుందని అన్నారు. ఆధునిక వసతులతో, విశాలమైన రెండు ఎకరాల ప్రాంగణంలో నిర్మించబోయే నూతన పోలీస్ స్టేషన్ అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఈ పనులు అక్టోబర్ నెలలో పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవం జరిపేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఆయన వెంట పాలకవీడు ఎస్ఐ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఎఐటియుసి హుజూర్‌నగర్ నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ఎఐటియుసి 11వ ప్రాంతీయ మహాసభలో నూతన కమిటిని ఎన్నుకున్నట్లు ఆ సంఘంజిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రం లోని ఎఐటియుసి కార్యాలయంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఎ ప్రభుత్వం కార్మికుల చేత పది నుంచి 14 గంటలు వెట్టిచాకిరి చేయించుకుంటూ బూర్జువా వర్గాలకు కార్మికుల శ్రమను దోచిపెడుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారని, 12 సంవత్సరాలు అధికారంలో ఉన్న నరేంద్ర మోడి ప్రభుత్వం ఒక్క ప్రభుత్వ రంగ సంస్థను కూడా నిర్మించలేకపోయిందని గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటికిగా అంబాని, ఆదానిల పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గౌరవ అధ్యక్షుడిగా ఇందిరాల వెంకటేశ్వర్లు, అధ్యక్షుడిగా త్రిపురం సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జడ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా జెట్టి ప్రసాద్, ముత్యాల భాస్కర్, సయ్యద్ రన్‌మియా, సహాయ కార్యదర్శులుగా యడవెల్లి వెంకటేశ్వర్లు, మారుడి శ్రీనివాసరెడ్డి, దేశబోయిన వీరయ్య, కోశాధికారిగా పానుగోతు గోపి, కమిటి సభ్యులుగా బెల్లకొండ గోవింద్, కొట్టు శ్రీను, దగ్గుపాటి సత్యానందం, ముదుసు పాపారావు, రామిశెట్టి సుబ్బారావు, రామ్మూర్తి, జక్కుల మల్లయ్య, సైదులు, జక్కుల రమణ లు ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావుకు ధాన్యవాదాలు తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే నష్టాల నివారణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిపోతుండటంతో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఏడీఏ కె.జగదీశ్వర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని ఊట్లపల్లి రైతువేదికలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యామ్నాయ పంటల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయని, బోర్లలో నీటి మట్టాలు క్రమంగా పడిపోతున్నాయని తెలిపారు. చెరువులు పూర్తిస్థాయిలో నిండే పరిస్థితులు కనిపించడం లేదని, చివరి దశలో వర్షాలు కురిసినా నీటి నిల్వలు ఆశించిన స్థాయికి చేరుకునే అవకాశాలు తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు మొత్తం విస్తీర్ణంలో వరి సాగు చేయడం ప్రమాదకరమని, కొంతభాగంలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం ద్వారా ఆర్థిక నష్టాలను తగ్గించుకోవచ్చన్నారు. జొన్న, పెసలు, మినుములు, కంది, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో బోర్లు, చెరువుల ద్వారా నీటి లభ్యత మరింత తగ్గే అవకాశం ఉన్నందున నీటి వినియోగాన్ని ఆదా చేసే వ్యవసాయ పద్ధతులను రైతులు అనుసరించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి ఎం.రుషేంద్రమణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్.గోపి, రాంచంద్రారెడ్డి, సతీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో గిన్నిస్ రికార్డు సాధించిన ఆలేటి సహదేవ్‌కు ఘన సన్మానం

### భవిష్యత్‌లో మరెన్నో అవార్డులు అందుకోవాలి



**ప్రజాపక్షం/కోదాడ:** అంతర్జాతీయ కరాటే పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబర్చి ప్రతిష్టాత్మకంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో సహదేవ్ చోటు దక్కించుకోవడం గర్వకారణమని పలువురు నాయిబ్రహ్మణ సేవా సంఘం నాయకులు తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణ నాయిబ్రహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఆలేటి గోపి ఆధ్వర్యంలో ఆ సంఘ భవనంలో సహదేవ్‌ను సంఘ సభ్యులు, పెద్దల సమక్షంలో పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కరాటేలో అంతర్జాతీయ స్థాయిలో రికార్డు సాధించి కోదాడ ప్రాంతానికి నాయిబ్రహ్మణ సమాజానికి సహదేవ్ గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్‌లో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు. తాడేపల్లి గోవిందరావు, ఆలేటి చిన్నసత్యనారాయణ,మాదవరపు సీతరాములు, ఆలేటి వెంకటేశ్వర్లు, గుడిమల్ల శ్రీహరి, వినకొల్లు శ్రీను, సన్నాయిల వీరబాబు, పిన్నెల్లి మురళి పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని కెఆర్‌ఆర్ డిగ్రీ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హదసరాణి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026–27 విద్యా సంవత్సరంలో బోధించుటకు గానూ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్, ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్, జువాలజీ సబ్జెక్టులు బోధించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరుతున్నామని తెలిపారు. ఈ సబ్జెక్టులు బోధించేందుకు సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులతో పాటు పిహెచ్‌డి, నెట్, సెట్ వంటి అదనపు అర్హతలు, బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే ఒసి, బిసి విద్యార్థులకు పిజిలో 55 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 25 శనివారం సాయంత్రం 4:30 లోగా దరఖాస్తులను కళాశాలలో అందజేయాల్సి ఉంటుందని తెలిపారు.

## కోతులు, కుక్కల బెడద నుండి కాపాడండి

### మున్సిపాలిటీ ముందు బిఆర్ఎస్ నిరసన

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో నెలకొని ఉన్న కోతులు, కుక్కల బెడద నుండి పట్టణ ప్రజలను కాపాడాలంటూ బిఆర్ఎస్ నాయకులు మున్సిపాలిటి కార్యాలయం ముందు మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలో కోతులు, కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయని, ఈ సమస్య అన్ని వార్డులలో ఉందన్నారు. వీటి కారణంగా ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్నారు. ప్రజలపై ఈ జంతువులు భౌతిక దాడులకు పాల్పడుతుండటంతో ఆసుపత్రుల పాలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గాయాలకు గురైన వారికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కమీషనర్‌కువినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండె సైదులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, నాయకులు జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, జిట్ట బొందయ్య, బొబ్బల శివశంకర్‌రెడ్డి, నిమ్మనగోటి శ్రీనివాస్, ఆగు అశోక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు శిక్షణ

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమంను మండల విద్యాధికారి, కోర్సు డైరెక్టర్ వనం సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మా టట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు రెండు సెషన్లుగా ఈనెల 20, 21, 22 తేదీల వరకు మొదటి సెషల్, 23, 24, 25 తేదీలలో రెండవ సెషన్ గా మండల స్థాయిలో ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రొగ్రాం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంను ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సదివినియోగం చేసుకుని వారి వారి పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ నడిగూడెం పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఆర్పీలు సురేష్, శ్రీనివాస్, వెంకన్న, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వైట్‌హౌస్‌లో కేసారం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పేజ్ 1, పేజ్ 2లలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ముఖ్యంగా డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం, అంతర్గత రహదారులు, కాంపౌండ్ వాల్, స్ట్రీట్ లైట్లు వంటి కనీస మౌలిక వసతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. 480 కుటుంబాలకు ప్రస్తుతం ఒక్క బోర్‌వెల్ మాత్రమే ఉండడంతో తీవ్ర నీటి సమస్య ఎదురవుతుందని, వెంటనే మరో అదనపు బోర్‌వెల్ ఏర్పాటు చేయించాలని కోరారు. వారి సమస్యలను విన్న ఆయన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకవెళ్లి సమస్యల పరిష్కరిస్తానన్నారు. అంతకుముందు వారు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సంఘం ఆధ్వర్యంలో బస్సుయాత్ర

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగష్టు 2 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బస్సుయాత్రను నిర్వహిస్తున్నామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో ఎల్గూరి గోవింద్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. పెన్షన్‌ను రూ.4వేలకు, ఎక్స్‌గ్రేషియాను రూ.10లక్షలు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చినప్పటి నుండి హామీలను విస్మరించారన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న బస్సు యాత్రకు గీత సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసిల్దార్‌ను కోరారు. ఈ సందర్భంగా తహసిల్దార్‌కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మడ్డి అంజిబాబట్టిపెల్లి నాగమల్లయ్య, కొండ అన్నపూర్ణ, బోడపట్ల జయమ్మ, నోము ల వెంకన్న పాల్గొన్నారు.

## దాశరథి అవార్డు గుడిపాటికి రావడం హర్షనియం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రముఖ రచయిత, కవి, జర్నలిస్టు, పాలపిట్ట సాహిత్య పత్రిక సంపాదకుడు గుడిపాటికి దాశరథి అవార్డు రావటంపై మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సాహితీ రంగంలో గుడిపాటి వివిధ సాహిత్య ప్రక్రియలలో గత మూడు దశాబ్ధాలుగా అలుపెరగని సేవలు చేశారన్నారు. సూర్యాపేటలో పుట్టి పెరిగి ఉన్నత శిఖరాలకు చేరుకోవడం పట్టణ వాసిగా ఎంతో గర్వకారణమన్నారు. ముమ్ముందు పాలపిట్ట సాహిత్య పత్రిక ద్వారా ఎందరో యువ రచయితలను ప్రోత్సహించాలని ఆకాంక్షించారు.

## తహసీల్దార్‌కు ఉపాధ్యాయుల సంఘాల సన్మానం

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎల్ మంగను మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసిల్దార్‌ను కోరారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయడంతో పాటు మండల అభివృద్ధికి ఉపాధ్యాయ సంఘం నాయకలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ నాయకులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సంఘ నాయకులు పిఆర్‌టియు నాయకుడు బి.నాగేశ్వరరావు, యూటిఎఫ్ కె.గోపయ్య, ఎస్టీయు నాయకుడు ఎం.పుల్లయ్య, ఎం.శ్రీనివాసరావు, ఆర్ నర్సిరెడ్డి, తుమ్మల నరేష్, వై.వెంకన్న, ఎం.సురేష్ పాల్గొన్నారు.

## నాటిని ప్రతి మొక్కను సంరక్షించాలి

### ఎంపిడివో మల్సూర్‌నాయక్

**ప్రజాపక్షం/నడిగూడెం:** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎంపిడివో మల్సూర్‌నాయక్ సర్పంచ్ దున్న శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను బ్రతికించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మొక్కలను నాటడమే కాదని, వాటిని సంరక్షించి పెద్ద చేయాల్సిన బాధ్యత అందరూ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, జూనియర్ అసిస్టెంట్ వంశీ, నర్సరీ సేవకురాలు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## మృతున కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆకుల సత్తమ్మ మృతి చెందగా వారి కుటుంబాని సర్పంచ్ చిన్నం బీరప్ప పరామర్శించి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. సత్తమ్మ మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భవిష్యత్‌లో సత్తమ్మ కుటుంబానికి అన్నీ రకాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల లగ్గాని పెద్ద బాలరాజు, లోడే ఇస్తారి, లగ్గాని రమేష్, ఆకుల యాకు, కడకంచి ఆంజనేయులు, ఆకుల లక్ష్మయ్య, ఆకుల బాలకృష్ణ, మహమ్మద్ ఇక్బాల్, గంధమాల శ్రీను, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి తీగల అశోక్ తదితరులు పాల్గొని సత్తన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# విద్యార్థులపై దమనకాండను నిరసిస్తూ నల్ల బ్యానర్లతో న్యాయవాదులు నిరసన



**ప్రజాపక్షం/నల్లగొండ :** నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన దమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నామని నల్లగొండ జిల్లా న్యాయవాదులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ప్రధాన ద్వారం ఎదుట నల్ల బ్యానర్లతో నిరసన చేపట్టి, దేశవ్యాప్తంగా విద్యార్థులు,యువత చేపడుతున్న ఉద్యమాలకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ నీట్ లీకేజీ ఘటన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన ఆందోళనలను పట్టించుకోకుండా శాంతియుత నిరసనలకు అడ్డంకులు సృష్టించడం, లాఠీచార్జీలు, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.సీనియర్ న్యాయవాదులు జి.మోహన్, జి.వెంకటేశ్వర్లు,అనంతుల శంకరయ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు భావప్రకటన స్వేచ్ఛ, శాంతియుత నిరసన హక్కులను గౌరవించాలని అన్నారు. విద్యార్థుల డిమాండ్లకు సమాధానం ఇవ్వకుండా బల ప్రయోగానికి పాల్పడటం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు.ఈ నిరసన కార్యక్రమంలో కట్టా అనంత రెడ్డి,దర్శనం నరసింహ,గుర్రం వెంకట్‌రెడ్డి, బ్రహ్మాచారి, భువనగిరి రవి, నర్సాజీ, నాగిరెడ్డి, బొమ్మరబోయిన వెంకన్న, కిషోర్ కుమార్, పందుల సైదులు, అన్నపూసల ఐలేష్, సంద యాదయ్య, ఆవుల ప్రేమసుందర్, బరిగల సైదులు, బి. వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# యశోద హైటెక్ సిటీ హాస్పిటల్స్‌లో కిడ్నీ వ్యాధులకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అత్యాధునిక వైద్య సదుపాయాలతో హైదరాబాద్ యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ యూనిట్ లో కిడ్నీ సంబంధిత వ్యాధులకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ప్రముఖ హెచ్.ఓ.డి.నెప్రాలజిస్ట్ డాక్టర్ రాజశేఖరా చక్రవర్తి నేతృత్వంలోవైద్య సేవలను అందిస్తున్నామని ప్రముఖ నెప్రాలజిస్ట్ హెడ్ డాక్టర్ మురళినాథ్ వాకుడాల తెలిపారు. మంగళవారం పట్టణంలోని స్కై ప్లాజా హాల్లో విలేకరుల సమావేశంలో డాక్టర్ మురళి నాథ్ మాట్లాడుతూ 395 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలను అత్యంత విజయవంతంగా నిర్వహించి ఎంతో మంది బాధితులకు పునర్జన్మ ప్రసాదించామన్నారు. కిడ్నీ చికిత్స విభాగంలో అరుదైన రికార్డును యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ రికార్డును సృష్టించిందన్నారు. సాధారణంగా కిడ్నీ మార్పిడికి రక్తపు గ్రూపులు కలవడం ప్రధానం అని, యశోద హాస్పిటల్స్ బృందం బ్లడ్ గ్రూపు వేరుగా ఉన్న రోగులకు సైతం విజయవంతంగా కిడ్నీ మార్పిడి నిర్వహించి, వారందరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపేలా చేయడంలో విజయం సాధించామన్నారు. శస్త్ర చికిత్సల విషయంలో వయసు ఒక అడ్డంకి కాదని, యశోద వైద్యులు నిరూపించారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితులలో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించామన్నారు. నల్గొండ జిల్లాలో ప్రతి 100 మందిలో 20 మందికి కిడ్నీ వ్యాధి కేసులు నమోదు అవుతున్నాయని, బీపీ షుగర్ తదితర వ్యాధులు ఉన్నవారు క్రియాటిన్ పరీక్షలు చేయించుకుంటూ వైద్యులకు సంప్రదించి మెరుగైన వైద్య సేవలు పొందాలన్నారు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ యూనిట్ మార్కెటింగ్ హెడ్ గంగుల చంద్రకాంత్‌రెడ్డి ఉన్నారు

# అడుగడుగునా బీసీలకు అన్యాయమే

### బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ



**ప్రజాపక్షం/యాదాద్రి :** బీసీ హక్కుల సాధన సమితి ఆలేరు మండలం రెండో మహాసభ ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం పోతు ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ హాజరై మాట్లాడుతూ అడుగడుగున బీసీలకు అన్యాయమే జరుగుతుందని, స్వాతంత్రానికి పూర్వం స్వాతంత్రానంతరం అన్యాయానికి గురైంది బీసీలు మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ మహనీయుడు కృషి ఫలితంగా ఎస్సీలు, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రంగాలలో మరియు రాజకీయ రంగాలలో రిజర్వేషన్ లభించాయని ఆ తర్వాత కాలంలో ఉప ప్రణాళికలు రక్షణ చట్టాలు వచ్చాయని కానీ దేశ జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు మాత్రం ఎలాంటి రాజకీయ రిజర్వేషన్లు లేవని కేవలం విద్యా ఉద్యోగ రంగాలలో మాత్రమే 27 శాతం రిజర్వేషన్లు లభించిందని, ఆ రోజుల్లో మండల్ కమిషన్ చేసిన సిఫారసుల మేరకు ఆ కొద్దిపాటి రిజర్వేషన్ మాత్రమే లభించాయని కనీసం సబ్ ప్లాన్ కానీ రక్షణ చట్టాలు కానీ కల్పించలేదన, కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు అడగకుండానే 13 వ రాజ్యాంగ సవరణతో ఈడబ్ల్యూఎస్ వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పించారని 56 శాతం ఉన్న బీసీలకు కనీసం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కావాలని ఎన్నో ఉద్యమాలు నిర్వహించినప్పటికీ అట్టి బిల్లు పెండింగ్లో ఉంచారని ఈ బీసీ వ్యతిరేకులకు తగిన గుణపాఠం సార్వత్రిక ఎన్నికలలో నేర్పేందుకు బీసీలు సిద్ధం కావాలన్నారు. చట్టసభలో రిజర్వేషన్, బడ్జెట్లో నిధులు కేటాయింపు 50 శాతం రిజర్వేషన్ పై సీలింగ్ ఎత్తివేత లాంటివి సాధించాలంటే బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే ఉద్యమాలలో బీసీలు ఐక్యమై పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగిల్, విండో డైరెక్టర్ చెక్క వెంకటేష్, సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, బీసీ సంఘాల నాయకులు చింతకింది రామానుజనం, మాటూరు జానమ్మ బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పోతు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాసరాజు, పేరు రాములు, చౌడబోయిన పరుశురాములు, పుణ్యబోయిన రవి, బర్ల ప్రశాంత్, ఆలేటి పూలమ్మ, అండాలు, కర్రి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి: ఎస్ఐ హనుమాన్

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** వాహనదారులు హెల్మెంట్‌ను తప్పనిసరిగా ధరించాలని హుజూర్‌నగర్ రెండవ ఎస్ఐ హనుమాన్ అనాన్నరు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణ కేంద్రంలోని పిఎస్ఆర్ సెంటర్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనాలపై వెళ్లు వారు ఇద్దరు కూడా హెల్మెంట్ ధరించాలని, మత్తు పానియాలు సేవించి వాహనాలు నడపకూడదని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తమ ప్రయాణంలో ఎలాంటి అటంకాలు కలుగకుండా ప్రయాణం చేసి క్షేమంగా గమ్యం చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి కృషి చెయ్యాలి

### కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులుగా నియమితులు అయినా అంగడి నాగరాజుకి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కి కృషి చెయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోత్నాక్ ప్రమోద్ కుమార్, ఎండీ జహంగీర్, పోకల యాదగిరి బర్రె జహంగీర్ శ్రీకాంత్, బిస్కుంట్ల సత్యనారాయణ, తాడూరి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికుల కోసం ఫ్యాన్ల పంపిణీ

**ప్రజాపక్షం/బొమ్మలరామారం:** యాదగిరిగుట్ట ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యం కొరకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశా zనుసారం బొమ్మలరామారం శ్రీకృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షులు కూకుట్ల ఈశ్వర్ యాదవ్ సహకారంతో యాదగిరిగుట్ట బస్ డిపో మేనేజర్‌కు 9 ఫ్యాన్లను మంగళవారం రోజున మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు దాసరి సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చీర సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు చీర్లరాజేశ్వర్ యాదవ్, మండల జేఏసీ అధ్యక్షులు చిలువేరు రాజమల్లారెడ్డి, నరసింహ యాదవ్, రవి కాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కు కల్పించాలి

**ప్రజాపక్షం/బీబీనగర్:** గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలోని పేద ప్రజలకు సాగు చేసుకోవడానికి పంచిన ప్రభుత్వ భూములపై యాజమాన్య హక్కులు కల్పించాలని తెలంగాణ భూ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన బీబీనగర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన భువనగిరి పట్టణంలో ఎస్‌వి హోటల్లో అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కుల కల్పించాలని సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు ఈ సమావేశానికి మండలంలో గల పేద ప్రజలు తమ అసైన్డ్ భూముల పట్టాలతోని హాజరుకావాలని ఆయన కోరారు. భారత ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ హాయంలో పేద ప్రజలకు పంచిన భూములకు ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా పేదలకు అధికారంలోకి వస్తే పేదల అసైన్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తామని జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సభలో హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో రైతులను చైతన్యపరిచే విధంగా సమావేశాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వర్ధన్, దప్పు వీరస్వామి, చుక్క స్వామి, బొట్టు ఐలయ్య, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## తాటికల్ పాఠశాలకు కుర్చీల విరాళం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని తాటికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆగ్రామానికి చెందిన మేడ రాములు సుమారు రూ.10 వేల విలువైన కుర్చీలను నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య సమక్షంలో zవిరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మేక నాగయ్య మాట్లాడుతూ, గ్రామంలో విద్యాభివృద్ధి కోసం దాతలు ముందుకు వచ్చి పాఠశాలలకు సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సభ్యులు ప్రజ్ఞాపురం వెంకన్న, పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, డాక్టర్ సాగర్ల సత్తయ్య, నర్రా వెంకట్ రెడ్డి, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య, చింతమల్ల చరిష్మా తదితరులు పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

### వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** రైతులు రసాయన ఆధారిత సాగు నుంచి క్రమంగా పకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి వ్యవసాయ అవగాహన సదస్సులో మాట్లాడారు. పకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు నేల సారవంతం పెరిగి నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. రైతులు సాగు చేస్తున్న పత్తి పంట, తేనెటీగల పెంపక క్షేత్రాన్ని సందర్శించారు. డ్రిప్పు సహాయంతో రైతులు తక్కువ నీటితో మంచి దిగుబడులు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని బి. పూజ, స్థానిక సర్పంచ్ ముత్యాల అంజయ్య, ఏఈఓలు రాజేష్, సైదులు, నవ్య, రైతులు పాల్గొన్నారు.

## పన్నాల శశికళకు ప్రముఖుల నివాళి

**ప్రజాపక్షం/నకిరేకల్:** సిపిఎం సీనియర్ నాయకురాలు పన్నాల శశికళ మృతి పట్ల పలువురు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల, ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్,ప్రముఖ వైద్యులు మోహన్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి వంటపాక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చౌగోని శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి లింగాల వెంక న్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు సాగుంట్ల నరసింహ, బహురోజు ఇందిరా, ఒంటెపాక కృష్ణ, ఆకుల భాస్కర్, గింజల లక్ష్మిలు తదితరులు నివాళులర్పించారు.

## మెట్ట పంటల సాగుపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మంగళవారం వ్యవసాయ విస్తరణ అధికారులు మెట్ట పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులలో రైతులు నీరు ఎక్కువగా అవసరం పడే వరికి బదులుగా కంది పంటను వేసుకోమని రైతులకు సూచించారు. 2025 వానాకాలంతో పోలిస్తే ఇది వరకు తక్కువ వర్షాపాతం నమోదైనదని, ఎల్‌నినో ప్రభావం వలన ఈ పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వారు సూచించిన నేపథ్యంలో రైతులు గమనించుకొని ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని తెలిపారు. ఆయిల్ ఫామ్, మరియు కూరగాయల పంటలపై కూడా అవగాహన కల్పించారు. రైతులు కంది పంటను పండించినచో పంటను అమ్ముకోవడానికి గుండాలలోనే కొనుగోలు కేంద్రం కూడా అందుబాటులో ఉందని తెలిపారు.

## బిఎల్‌ఏలకు నజరానా అందజేత

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండల కేంద్రంలో స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో చురుకుగా పాల్గొని మ్యాపింగ్ చేసిన బిఎల్‌ఏలకు డిసిసి అధ్యక్షులు, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 5 వేల రూపాయల చోప్పున నగదు బహుమతిని అందజేసి అబినందించారు. అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమం పార్టీకి అత్యంత తకీలకమైందని అన్నారు. ప్రతి బిఎల్ఏ తమ పరిధిలోని బూత్ల వారీగా ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. గ్రామశాఖ నాయకులు, బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు)తో సమన్వయం చేసుకుంటూ 100 శాతం ఓటరు ధృవీ



కరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్‌ఏ), గ్రామశాఖ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధితులకు కంటి అద్దాలు పంపిణీ



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి పట్టణ కేంద్రంలో కంటి సమస్యలతో బాధపడే బాధితులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి కళ్ళ అద్దాలను పంపిణీ చేశారు. పోచంపల్లి ప్రొడ్యూసర్ కంపెనీ, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ సహకారంతో మంగళవారం జరిగిన శిబిరంలో అప్టోమిస్టులు రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి తగిన ఆరోగ్య సూచనలు ఇచ్చి కంటి చుక్కల మందులు పంపిణీ చేశారు. పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, సహకార సంఘం అధ్యక్షులు భారతలవ కుమార్, కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, వెంకటరమణ, సిల్క్ సహకార సంఘం అధ్యక్షులు చింతకింది రమేష్, కౌన్సిలర్ కొండమడుగు ఎల్ల స్వామి, కౌన్సిలర్ లింగ స్వామి, మార్కండేశ్వర స్వామి, మంగళపల్లి శ్రీహరి, భోగ విష్ణు, పాలది యాదగిరి, కార్మిక సంఘం కార్యవర్గం కోశాధికారి రుద్ర సూర్యప్రకాష్, సహాయ కార్యదర్శి బిట్ల గణేష్, పొట్ట బత్తిని వేణు కుమార్, కటకం శ్యామ్సుందర్, కూరపాటి భాస్కర్, గుండు రాజేశ్వరి, గుర్రం హేమలత, చేనేత నాయకులు శ్రీనివాస్, గుండు ప్రవీణ్, సీత కృష్ణ, కలకుంట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకుంటా

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని మర్యల గ్రామంలో సోమవారం సంగీ స్వామి కమలమ్మ దంపతులు ఉంటున్న పెంకుటిల్లు షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన కుటుంబాన్ని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారి ఇల్లుల సందర్శించి పరామర్శించారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు రెండు లక్షల 50 వేల రూపాయలు అప్పు తెచ్చిన డబ్బులు మంటలలో కాలిపోవడంతొ కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆ కాలిపోయిన డబ్బులను ఆర్బిఐ శాఖకు పంపి డబ్బులను తెప్పించే విధంగా ప్రయత్నిస్తానని వారికి హామీ ఇచ్చారు. తన వంతు సహకారంగా బీర్ల ఫౌండేషన్ తరపున నగదును అందజే



శారు. నూతన ఇంటి నిర్మాణానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, సింగల్ విండో చైర్మన్ మల్లేశం, ప్రతినిధి కవిత వెంకటేష్ గౌడ్, సునీత రవీందర్ నాయక్, మహిళా అధ్యక్షురాలు కళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సంగీత, పుష్పారెడ్డి, స్వప్న రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ మొకు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల అనుసంధాన నెట్‌వర్క్ ప్రారంభం

### ప్రజలకు న్యాయ సహాయం,ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వేదిక




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రజలకు న్యాయ సహాయం, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ సేవలను సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రజా ఫిర్యాదుల అనుసంధాన నెట్‌వర్క్(ప్రాజెక్ట్ పిఆర్ఏఎన్.ను నల్లగొండ జిల్లా న్యాయ సేవల సంస్థ(డీఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఐక్యరాజ్యసమితి ఆర్థిక,సామాజిక వ్యవహారాల విభాగంలో నమోదైన జీకేనెక్ట్ సంస్థ,న్యూఢిల్లీకి చెందిన జీకే నామ్ విద్యా,సేవా ట్రస్ట్ సహకారంతో ఈకార్యక్రమాన్ని చేపట్టింది.జిల్లా న్యాయ సేవల సంస్థ చైర్మన్,ప్రధాన జిల్లా సెషన్స్ న్యాయమూర్తి పి.వసంత్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి పౌరుడికి న్యాయ సేవలు సులభంగా చేరాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ఈప్రాజెక్ట్ ద్వారా మహిళలు,పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు తదితర వర్గాలకు న్యాయ సలహా,ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, కౌన్సెలింగ్, మధ్యవర్తిత్వ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మార్గదర్శకత్వం అందించనున్నారు. ఫిర్యాదు నమోదు నుంచి సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నిరంతర పర్యవేక్షణతో ఆరు దశల్లో సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి విశ్రాంత ఎన్ఐఏ ప్రత్యేక న్యాయమూర్తి కుతూరు రవీందర్ రెడ్డి,విశ్రాంత జిల్లా న్యాయమూర్తి సత్తారు రజనీ,సుప్రీంకోర్టు న్యాయవాది సయ్యద్ రిజ్వాన్ న్యాయ సలహా మండలి సభ్యులుగా సహకారం అందిస్తున్నారు.

## సిసి రోడ్ల పనులపై సమగ్ర విచారణ చేపట్టిన తర్వాతే బిల్లులు ఇవ్వాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని గుడిమల్కాపురం గ్రామపంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులపై సమగ్ర విచారణ చేపట్టి విచారణ పూర్తయ్యే వరకు బిల్లులు నిలిపివేయాలని వార్డు సభ్యులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ ఉప సర్పంచ్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సిసి రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని రోడ్డు క్యూరింగ్ కోసం ఎలాంటి అధికారిక అనుమతి లేకుండానే గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామపంచాయతీ ట్యాంకర్ ను వినియోగిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీరమల్ల కార్తీక్, ఏనుగు రఘుపతి, ఉడుగునాగరాజు, టంగుటూరు పద్మ, సయ్యద్ పాషా లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుడి బాధ్యత

**ప్రజాపక్షం/హాలియా:** రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవరావు అన్నారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో మిషన్ ట్రిబుల్ ఆర్ రోడ్డు భద్రత కమిటీ తో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాలు సిఐ రాఘవరావు మాట్లాడుతూ మనిషి ప్రాణం ఎంతో విలువైనదని ప్రతి ఒక్కరు గుర్తించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగడంలో నిర్లక్ష్యమే అధిక భాగం ఉంటుందని రోడ్డుపై ప్రయాణించేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని ఇందులో ప్రతి పౌరుడు దీనిని ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలని తెలిపారు. రోడ్డు భద్రత కమిటీలు చురుకుగా పనిచేస్తూ ప్రమాదాల నివారణలో వాటి బాధ్యత ఉండాలని చెప్పారు.ఈ సమావేశానికి హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్, మూడో వార్డ్ కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి, 9వ వార్డ్ కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బహుజన ఆత్మగౌరవ పోరాటానికి 11 ఏళ్ల ప్రస్థానం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** భీమ్ ఆర్మీ భారత్ ఏక్తా మిషన్ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం పట్టణంలోని ఓ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షుడు వనం మహేందర్ మాట్లాడుతూ భీమ్ ఆర్మీ 11 ఏళ్ల ప్రస్థానం ఒక సంస్థ చరిత్ర మాత్రమే కాదని,బహుజనుల ఆత్మగౌరవం,హక్కులు,సామాజిక న్యాయం కోసం సాగిన ఉద్యమానికి ప్రతీకగా నిలిచిందన్నారు.ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ కార్యకర్తల త్యాగం,అంకితభావంతో సంస్థ బలోపేతమైందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువల పరిరక్షణ, సామాజిక సమానత్వం సాధనే భీమ్ ఆర్మీ లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు,జంగీర్ ఖాన్,సిపిఎం మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న,డిఎస్‌పి మండల కన్వీనర్ బోడ రావణ్ మహారాజ్,టీడీపీ లింగాల యాదయ్య, ఎస్‌కే నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియూసి జిల్లా ఉపాధ్యక్షుడిగా బరిగెల వెంకటేష్ ఎన్నిక

**ప్రజాపక్షం/చండూరు :** ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా 11వ మహాసభలో చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన బరిగెల వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుర్రంపూడ్ మండల కేంద్రంలో జరిగిన మహాసభలో ఈ ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా బరిగెల వెంకటేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్న మహాసభ ప్రతినిధులు, జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ,వారి సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లాలో అసంఘటిత, నిర్మాణ, వ్యవసాయ, కార్మిక చట్టాల పరిరక్షణ, సామాజిక భద్రతా పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.ఈ ఎన్నిక పట్ల చండూరు మండలంలోని కార్మిక సంఘాల నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు, సిపిఐ నాయకులు, కార్మికులు వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హైకోర్టు శాశ్వత అడ్వకేట్‌గా గంధమల్ల కరుణాకర్

**ప్రజాపక్షం/మోటకొండూర్ :**ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ పరీక్షలలో మోటకొండూర్ మండలం నాంచారి పేటకు చెందిన గంధ మల్ల కరుణాకర్ అత్యంత ప్రతిభతో పరీక్ష రాసి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధికారికంగా విడుదల చేసిన ఫలితాలలో విజయం సాధించి తెలంగాణ శాశ్వత హైకోర్టు అడ్వకేట్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గంధ మల్ల కరుణాకర్ ను గ్రామస్తులు బార్ కౌన్సిల్ సభ్యులు అభి నందించారు.

## ‘సర్’ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/చింతలపాలెం:** సర్ నమోదు ప్రక్రియను వంద శాతం పూర్తి చేసేందుకు బిఎల్ఓలకు బిఎల్ఏలు సహకరించా లని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నందిరెడ్డి ఇంద్రారెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీలో సర్ ప్రక్రియలో భాగంగా నడుస్తున్న ఓటర్ సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లా డారు. ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు జరగ కుండా ప్రతి ఒక్కరి ఓటు తప్పనిసరిగా నమోదు చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు లక్ష్మి, జ్యోతి, నిర్మల, జానిపాషా, దస్తగిరి, బంటు, నాయకులు వెంకటరెడ్డి, సురేం దర్, రాజశేర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా శీత్లా పండుగ

**ప్రజాపక్షం/చింతలపాలెం:**మండలంలోని ఎర్రకుంట తండ గ్రామంలో శీత్లా పండుగ మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. మహిళలు గిరిజన సాంప్రదాయ వస్త్రధారణలతో అలంకరించుకొని బోనాలను తలపై మోసు కుంటూ, వాయిద్యాల నడుమ భారీ ఊరేగింపుగా శీతల తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని వర్షాలు సమృద్ధిగా పండి పంటలు పండాలని, ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్ర మంలో పలు పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ వార్డు మెంబర్‌కి మాజీ ఎమ్మెల్యే సునీత పరామర్శ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :**మండలంలోని మాదాపురం గ్రామ మాజీ వార్డు మెంబర్ సిద్ధెంకి మహేష్ ఇటీవల ప్రమాదవ శాత్తు గాయపడిన విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శిం చారు. అనంతరం గొల్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ బింగి మీనా మామ,బింగి పాండు తండ్రి బింగి లక్ష్మయ్య ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట గ్రామ సర్పంచ్ సీతరాజు, మండల బిఆరెస్ నాయకులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ డైరెక్టర్‌ని సన్మానించిన సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/మోటకొండూర్ :**వంగపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన మోటకొండూరు మండల కేంద్రా నికి చెందిన భాస్కరుని రఘునాథరాజును యాదాద్రి భువన గిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారా యణ, మోటకొండూరు మండల సిపిఐ కార్యదర్శి గాదగాని మాణిక్యంలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోలగాని సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి అధిష్టానం తగిన గుర్తింపు కల్పించిందని అన్నారు.

# ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన అవసరం



**ప్రజాపక్షం/సూర్యాపేట (ఆత్మకూర్(ఎస్)) :** ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఐ ఐలయ్య అన్నారు. మంగళవారం ఆత్మకూర్(ఎస్) పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎరైవ్ అలైవ్ ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆయన వాహనదారు లకు, స్థానిక ప్రజలకు రహదారి భద్రత, నిబంధనలపై అవ గాహన కల్పించారు. ప్రయాణాల్లో ప్రతి ఒక్కరూ సురక్షి తంగా గమ్యాన్ని చేరుకోవాలనే ఉద్దేశంతోనే ఎరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వాహనాలు నడిపేట ప్పుడు స్వల్ప అలసత్వం వల్ల అమూల్యమైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని అన్నారు. ద్విచక్ర వాహనదా రులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయవద్దని అలా నడిపితే మీతోపాటు ఎదుటివారి ప్రాణాలకు కూడా ప్రమాదకరమన్నారు. అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అతి వేగంగా, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపవద్ద న్నారు. మైనర్లు వాహనాలు నడిపించడం నేరమన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పా టిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పోలీస్, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# జైల్‌భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :**కేంద్ర ప్రభుత్వం అనుస రిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు వ్యతిరేక విధానా లను వ్యతిరేకిస్తూ ఆగష్టు 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్‌భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున్ రెడ్డి పిలుపుని చ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నర సింహారెడ్డి భవన్‌లో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సద స్సులో ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రం తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని విమర్శించారు. విద్యుత్ సవరణ బిల్లుతో రైతులపై అదనపు భారం పడి వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు ఐక్యంగా పోరాడితేనే ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవ చ్చని స్పష్టం చేశారు. జైల్‌భరో కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట్ నారా యణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములక లపల్లి రాములు అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ సమావే శంలో నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, కందాల శంకర్ రెడ్డి, కొలిశెట్టి యాదగిరి రావు, చెరుకు ఏకలక్ష్మి, కొప్పుల రజిత పాల్గొన్నారు.

# సరికొత్త విధానాలతో చేనేత పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలి

### తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :**సరికొత్త విధానాలతో చేనేత పరిశ్రమ మరింత అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయా లనీ తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు. మంగళవారం పోచంపల్లి చేనేత కేంద్రాన్ని సందర్శించిన ఆయన చేనేత కార్మికుల స్థితిగతు లను పరిశీలించారు. చేనేత సహకార సంఘాన్ని సందర్శించి ఉత్పత్తులను వివరాలను వ్యాపార డిమాండ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సహకార సంఘం అధ్యక్షులు భారత లవ కుమార్ ప్రొఫెసర్ ను శాలువాతో సత్కరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు ఇస్తూ కార్మికుల జీవనోపాధికై కొత్త రూపొందించాలని ఆయన కోరారు. నిజాం కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ తడక యాదగిరి ఆయన వెంట ఉన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

**ప్రజాపక్షం/మోటకొండూర్ :**మోటకొండూరు మండలం లోని చామాపూర్, అమ్మనబోలు 3 సెంటర్లలో అంగన్వాడి టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నందున భర్తీ చేసేందుకు తెలం గాణ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆలేరు ఐసిడి ఎస్ సిడిపిఓ స్వరాజ్యం తెలిపారు. రోస్టర్ విధానం ప్రకారం చామాపూర్ ఎస్టి, అమ్మనబోలు ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసు కోవాలని, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న డాకుమెంట్ జిరాక్స్ కాపీలను ఆగస్టు 3 నుండి ఏడో తేదీ వరకు అన్ని పని దినము లలో ఐసిడిఎస్ ఆలేరు ప్రాజెక్టు కార్యాలయం నందుసమ ర్పించాలని తెలిపారు. టీచర్ పోస్టులకుఇంటర్మీడియట్ ఉత్తీ ర్ణత తప్పనిసరి అని, కులము, నివాస ధ్రువీకరణ పత్రములు, వైకల్యం ఉన్న అభ్యర్థులు సదరన్ సర్టిఫికెట్లు, తప్పనిసరిగా జతచేయాలని తెలిపారు.

# టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డు ఉద్యమం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :**రాష్ట్రంలోని కేజీబీవీలలో, అర్బన్ రెసి డెన్షియల్ స్కూల్లో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బంది సమస్యలపై టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ద్వారా సమస్యల తీవ్రతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపో వడం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య ఆధ్వర్యంలో తుర్కపల్లి మండ లంలోని రాంపూర్ లో గల కేజీబీవీ పాఠశాలలో పని పనిచేసే బోధన బోధనేతర సిబ్బంది నుండి రాసిన పోస్టు కార్డు ఉత్తరా లను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీ బీవీలో పని చేస్తున్నటువంటి సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం, ఆరోగ్య పథకంలో వీరిని కూడా భాగస్వా ములు చేయాలని డిమాండ్ చేశారు.

## ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/రామన్నపేట:**రామన్నపేట సుభాష్ సెంటర్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మ దిన సందర్భంగా సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్య క్షులు పున్న జగన్మోహన్, బట్టల కాంగ్రెస్ అధ్యక్షులు జమీరుద్దీన్, జిల్లాకాంగ్రెస్ కార్య దర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కందిమల్ల గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జెల్ల వెంకటేష్, వనం చంద్రశేఖర్ గుత్తా నర్సిరెడ్డి, సాల్వేర్ అశోక్, శంబాల వెంకన్న, మొహమ్మద్ నాసర్, రాయిని రమేష్, కోట సుధాకర్, ఏ.లక్ష్మణ్, మహమ్మద్ రిజ్వాన్, బండ అంజిరెడ్డి, ఏటెల్లి పరమేశ్, లెంకల ప్రవీణ్, మొహమ్మద్ అజార్, శోభ, కాంగ్రెస్ కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## మహాసభ వాల్ పోస్టర్లు విడుదల చేసిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/తుర్కపల్లి:**దేశవ్యాప్తంగా బిసి ఉద్యమాన్ని విస్తరించడంలో భాగంగా బిసి రిజ ర్వేషన్ల ఆరాధ్యులు బీసి మండల్ డే సందర్భ ంగా ఆగస్టు 7న బెంగళూరులో జరగబోయే అఖిల భారత జాతీయ ఒబిసి 11వ మహాసభ వాల్ పోస్టర్లను మంగళవారం నాడు ఆలేరు నియోజకవర్గములో, బిసి సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో, జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహ స్వామి అధ్యక్షతన ఆలేరు నియోజకవర్గ శాస నసభ్యులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై ‘చలో బెంగుళూరు‘ ఓబిసి జాతీయ మహాసభ వాల్పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం భువనగిరి నియోజకవర్గ అధ్యక్షుడు సాబన్ కార్ వెంకటేష్, ఆలేరు నియోజకవర్గం అధ్య క్షుడు పేరపు రాములు, తుర్కపల్లి మండల అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్, భువన గిరి మండల అధ్యక్షుడు జిన్న మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాంబేష్, వివిధ బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సుదర్శన జయంతి

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ సుదర్శన జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి సుదర్శన భగవానునికి నవకలశ తిరుమంజ స్నపనం, కలశస్థాపన, అగ్నిప్రతిష్ట, శ్రీసుదర్శన శతనామార్చనలతో పూజలు నిర్వహించి సుదర్శన యాగం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవ ర్తుల వేణుగోపాలాచార్యులు సుదర్శన భగవా నుని వైభవాన్ని భక్తులకు తెలిపారు. ఆనందం, ఆరోగ్యం, గ్రహబాధలు, దృష్టి దోషాలు తొలగేందుకు సుదర్శన యాగం జరుపుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో పూజార్లు సంక ర్షణ ఆచార్యులు, రామానుజాచార్యులు, ఆల య అభివృద్ధి సభ్యులు, ఆండాళ్ గోష్టి, వికాస తరంగిణి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.